పది ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన షైన్ విద్యార్థులు ఉత్తీర్ణత

విశ్వంభర, హనుమకొండ : కార్పోరేటు విద్యాసంస్థలను తలదన్నేల విద్యారంగంలో విశిష్ట సంస్థగా పేరొందిన షైన్ విద్యార్థులు బుధవారం విడుదలైన పది ఫలితాల్లో తమ అత్యుత్తమ ప్రతిభ కనబరిచి, వరంగల్ ఉమ్మడి జిల్లాకే తలమానికంగా నిలిచారు. షైన్ అంటే కేవలం 'ఐఐటి' నే కాదని అన్ని రంగాల్లో మేమే ముందుంటామని మరోసారి రుజువు అయ్యిందని షైన్ విద్యాసంస్థల చైర్మన్ మూగల కుమార్ యాదవ్ తెలిపారు. జిల్లాలోనే అత్యధికంగా 588/600 మార్కులు -బి ఆదిత్య దీక్షిత్, 580/600 మార్కులు -జి జ్ఞానదీప్, 579/600 మార్కులు -పి. హాసిని, మణికంత, రింషా జైనబ్ సాధించారు. 570 మార్కులకు పైగా 23 మంది, 560 మార్కులకు పైగా 53 మంది, 550 మార్కులకు పైగా 92 మంది, 500 మార్కులకు పైగా 371 మంది, మూగల కుమార్ యాదవ్ తెలిపారు.

నెల్లికుదురు 95.62 శాతం ఉత్తీర్ణత ఎంఈఓ రాందాస్

విశ్వంభర, నెల్లికుదురు: 10వ తరగతి పరీక్ష ఫలితాల్లో నెల్లికుదురు మండలం 95.62 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు మండల విద్యాశాఖాధికారి ఎ.రామ్ దాస్ తెలిపారు. స్థానిక ఎమ్మార్సీ కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ.. మండల వ్యాప్తంగా 8 ప్రభుత్వ హైస్కూల్ల నుంచి 346 మంది విద్యార్థులు పరీక్షలకు హాజరవ్వగా 337 మంది ఉత్తీర్ణత సాధించగా, 9 మంది విద్యార్థులు ఫెయిలయినట్లు తెలిపారు. మండలంలో జడ్.పి.హెచ్.ఏస్ ఆలేరు కేజీబీవీ నెల్లికుదురు జడ్.పి.హెచ్.ఎస్ మునిగలవీడు పాఠశాలలు 100% ఉత్తీర్ణత సాధించినట్లు చెప్పారు. మండలంలోని మోడల్ స్కూల్ కు చెందిన జి నందిని 573 మార్కులతో మండల టాపర్గా నిలవగా, మేచరాజుపల్లి హై స్కూల్ సముద్రాల ప్రశాంతి 553 మార్కులతో ద్వితీయ స్థానం, నెల్లికుదురు ప్రభుత్వ ఉన్నత పాఠశాలకు చెందిన టి సుమంత్ ఆంజనేయులు 545 మార్కులతో తృతీయ స్థానం, ఆలేరు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన జి విజయ్ కుమార్ 544 మార్కులతో 4వ స్థానంలో నిలిచారు. మండలంలోని అన్ని హైస్కూల్లో మంచి ఉత్తీర్ణత శాతంను సాధించేందుకు కృషిచేసిన ఉపాధ్యాయులకు ఎంఈఓ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన

విశ్వంభర, సూర్యాపేట టౌన్ : CMR షాపింగ్ మాల్ సూర్యాపేట షీ టీమ్స్ ఆధ్వర్యంలో అవగాహన కార్యక్రమం నిర్వహించి మహిళా రక్షణ చట్టాలు, మహిళల పట్ల వేధింపులపై ఫిర్యాదు, డయల్ 100, సైబర్ మోసాల నుంచి రక్షణ, బాల్య వివాహాలు, లింగ నిర్ధారణ, మూఢనమ్మకాలు, సత్ప్రవర్తన తో పిల్లల పెంపకం మొదలగు అంశాలపై షాపింగ్ మాల్ మహిళా వర్కర్స్ కి అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా షీ టీమ్స్ ఇన్చార్జి మహిళా ఎస్సై నీలిమ మాట్లాడుతూ.. జిల్లా ఎస్పీ నరసింహ ఐపీఎస్ ఆదేశాల మేరకు జిల్లా వ్యాప్తంగా మహిళల రక్షణ పట్ల అవగాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. ఉద్యోగం చేసే చోట మహిళలను గౌరవించాలని అన్నారు. ఎవరైనా ఇబ్బందులకు గురి చేస్తే పోలీస్ వారికి ఫిర్యాదు చేయాలని అన్నారు. సాంకేతికత పెరగడం వల్ల అదే స్థాయిలో సైబర్ మోసాలు మొబైల్ ఫోన్లకు వచ్చే లింకులు మెసేజ్లు అవగాహన లేకుండా అపరిచితులు తెలపడం బ్యాంక్ అకౌంట్ వివరాలు వ్యక్తిగత వివరాలు అపరిచితులు తెలపడం వల్ల సైబర్ మోసాలు జరుగుతున్నాయని అన్నారు. సైబర్ నేరం జరిగితే వెంటనే 1930 కి ఫిర్యాదు చేయాలని కోరారు.

స్పింట్ డయాగ్నస్టిక్స్ ను ప్రారంభించిన ఎమ్మెల్యే

విశ్వంభర, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం 132 - జీడిమెట్ల డివిజన్ సుచిత్రలోని క్రితుంగ రెస్టారెంట్ వద్ద నూతనంగా ఏర్పాటుచేసిన స్పింట్ డయాగ్నస్టిక్స్ ను బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ వైద్యరంగంలో రోజురోజుకూ పెరుగుతున్న సాంకేతిక మార్పులతో "రోగ నిర్ధారణ, రోగానికి చికిత్స" అందించడంలో స్పింట్ డయాగ్నొస్టిక్ అత్యుత్తమ సేవలు అందిస్తుందని ఆశిస్తున్నట్లు తెలియజేశారు. పేదలకు తక్కువ ధరకు వైద్యసేవలు అందించాలనే సంకల్పంతో 2021 సంవత్సరంలో డాక్టర్ భరత్ రెడ్డి గారి స్థాపించబడిన "స్పింట్ డయాగ్నస్టిక్స్" అతితక్కువ కాలంలో 7వ శాఖను సుచిత్రలో ఏర్పాటుచేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. రానున్న రోజుల్లో మరింతగా విస్తరించాలన్నారు. ఈ కార్యక్రమంలో బిఎస్ఆర్ పౌల్ట్రీ ఫామ్స్ చైర్మన్ డి.బ్రహ్మానంద రెడ్డి, స్పింట్ డయాగ్నొస్టిక్ ఎండి డాక్టర్ భరత్ రెడ్డి, డాక్టర్ చంద్ర శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ సీనియర్ నాయకులు సంపత్ మాధవరెడ్డి, కుంట సిద్ధిరాములు, గుమ్మడి మధుసూదన్ రాజు, సుధాకర్ గౌడ్, నరేందర్ రెడ్డి, సమ్మయ్య నేత, యేసు, నదీమ్ రాయ్, విజయ్ హరీష్, స్పింట్ డయాగ్నొస్టిక్ సీవోవో తరుణ్ ఆదిత్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజల్లో సామాజిక చైతన్యాన్ని పెంపొందించిన గొప్ప సంఘసంస్కర్త బసవేశ్వరుడు –ఎమ్మెల్యే కేపీ. వివేకానంద

విశ్వంభర, కుత్బుల్లాపూర్ : కుత్బుల్లాపూర్ నియోజక వర్గం సూరారం 129వ డివిజన్ టీఎస్ఐఐసీ కాలనీ బసవేశ్వర చౌక్ వద్ద వీరశైవ లింగాయత్ సమాజం ఆధ్వర్యంలో నిర్వహించిన బసవేశ్వర 892 జయంతి వేడుకలకు బిఆర్ఎస్ పార్టీ విప్,ఎమ్మెల్యే కెపి.వివేకానంద్ ముఖ్య అతిథిగా హాజరై బసవేశ్వర విగ్రహానికి పూలమాలలు వేసి ఆయన సేవలను కొనియాడారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ విప్, ఎమ్మెల్యే కేపీ. వివేకానంద్ మాట్లాడుతూ తన మాటలతో ప్రజల్లో నింపి సామాజిక చైతన్యాన్ని సంఘసంస్కర్త బసవేశ్వరుడన్నారు. ఈ కార్యక్రమంలో కార్పొరేటర్లు మంత్రి సత్యనారాయణ, సురేష్ రెడ్డి, మేడ్చల్ జిల్లా ఫిషరీస్ కో-ఆపరేటివ్ చైర్మన్ మన్నె రాజు, పాక్స్ డైరెక్టర్ పరుష శ్రీనివాస్ యాదవ్, మాజీ గ్రంథాలయ చైర్మన్ నాగరాజు యాదవ్, మాజీ కౌన్సిలర్ నర్సారెడ్డి శ్రీనివాస్ రెడ్డి, డివిజన్ అధ్యక్షులు పుప్పాల భాస్కర్, పోలే శ్రీకాంత్, సీనియర్ నాయకులు గుబ్బల లక్ష్మీనారాయణ, శేషాచారి, భాస్కర్ రెడ్డి, టీఎస్ఐసీసీ కాలనీ అధ్యక్షులు చెక్క సురేష్, సాయిబాబా, నేతి రాజ, వీరశైవ లింగాయత్ సంఘం అధ్యక్షులు నాగరాజ్ గౌడ, గౌరవాధ్యక్షులు ప్రకాష్, రుద్ర కుమార్,అమర్ నాథ్, వీరశెట్టి, బస్వ రాజు, బద్రప్ప, శరణప్ప, రమేష్, సోమశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

అంతర్రాష్ట్ర మోటార్ బైక్ దొంగల ముఠా గుట్టురట్టు 14 మోటార్ బైక్ లు స్వాధీనం ఎస్పీ శరత్చంద్ర పవర్

విశ్వంభర, మిర్యాలగూడ : తెలంగాణ రాష్ట్రంలోని దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్టూర్, పొన్నూరు పట్టణాలలో రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న మోటార్ సైకిల్ల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను అరెస్టు చేసినట్లు జిల్లా యస్పీ శరత్ చంద్ర పవార్ బుధవారం జిల్లా పోలీస్ కార్యాలయం లో ఏర్పాటు చేసిన వేలేకరుల సమావేశం లో వివరాలు వెల్లడించారు. కేటుగాళ్ళ నుండి రూ. 26,50,000 విలువగల 14 మోటార్ సైకిలను స్వాధీనపరచుకునట్లు తెలిపారు. ఎస్పీ తెలిపిన వివరాల ప్రకారం ఏపీలోనే గుంటూరు జిల్లా చిలకలూరిపేటకు చెందిన నలమాల యెర్రబ్బాయి, గుంజి అంకమ రావు అనే ఇద్దరూ, పల్నాడు జిల్లా పిడుగురాళ్ల కు చెందిన మట్టిపల్లి శ్రీకాంత్ లు దొంగతనాలకు పాల్పడ్డారు.కాగా ముగ్గురు నేరస్తులలో మొదటి వ్యక్తి గత మూడు సంవత్సరాలుగా రాష్ట్రం లోని నల్గొండ జిల్లాలో గల దామరచర్ల, నల్గొండ పట్టణం, నార్కట్పల్లి, ఇబ్రహీంపట్నం, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలోని మార్టూర్, పొన్నూర్ పట్టణాలలో గల ప్రభుత్వ కార్యాలయాలు, జన సంచారం గల హోటలు, వైన్స్ ల వద్ద, రాత్రి సమయంలో ఇంటి ముందు పార్క్ చేసి ఉన్న రాయల్ ఎన్ఫీల్డ్, పల్సర్ బైకులను దొంగిలించి తన స్నేహితులైన మిగిలిన ఇద్దరు వ్యక్తులతో కలసి వాటిని తక్కువ ధరకు అమ్ముకొని వచ్చిన డబ్బులతో జల్సాలు చేసేవారు. నేర పరిశోధనలో భాగంగా బుధవారం తెల్లవారు జామున వాడపల్లి ఎస్సై తన సిబ్బంధి తో కలసి వాడపల్లి గ్రామ శివారులోని తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ చెక్ పోస్ట్ వద్ద వాహనాలను తనిఖీ చేయుచుండగా అదే సమయంలో మొదట ఇద్దరు నేరస్థులు గతంలో మాదిరిగానే దొంగిలించిన మోటార్ సైకిల్ ను అమ్మడానికి గుంటూరు వైపునకు వెల్లుతుండగా అనుమానం వచ్చి పట్టుకొని విచారించగా నేరాన్ని ఒప్పుకున్నారు. అనంతరం వారి ముగ్గురి వద్ద నుండి 14మోటార్ సైకిల్ లను స్వాధీనపరుచుకున్నారు. ఈ ముగ్గురు నేరస్తుల పై గతంలో నల్గొండ జిల్లాలో 66 మోటార్ సైకిల్ ను దొంగిలించిన కేసులు ఉన్నాయి. కాగా కేసులను చేధించి ప్రజలకు పోలీస్ ల పై మరింత నమ్మకం కలిగేలా చేసిన మిర్యాలగూడ డీఎస్పీ రాజశేఖర్ రాజు ను అభినందించారు. మిర్యాలగూడ రూరల్ సీఐ పి యన్ డి ప్రసాద్, సిసిఎస్ ఇన్స్పెక్టర్ డానియల్, వాడపల్లి ఎస్సై శ్రీకాంత్ రెడ్డి, సిబ్బంది సతీశ్, భాస్కర్, వెంకటేశ్వర్లు, రషీద్, నల్లగొండ సిసిఎస్ సిబ్బంధి హెడ్ కానిస్టేబుల్ విష్ణువర్ధన గిరి, రాంప్రసాద్, పుష్పగిరి, శ్రీనివాస్ రెడ్డి లను జిల్లా ఎస్పి అభినందించి రివార్డ్ ప్రకటించారు.

చిన్నారులతో కలిసి క్రికెట్ ఆడిన ఎంపీ వద్దిరాజు

విశ్వంభర, భువనగిరి : రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర భువనగిరిలో బుధవారం చిన్నారులతో కలిసి సరదాగా క్రికెట్ ఆడారు. భువనగిరిలోని విద్యానగర్ లో ఓ ప్రైవేట్ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ రవిచంద్ర రోడ్ పక్కన చిన్నారులు క్రికెట్ ఆడుతుండడాన్ని చూసి కొద్దిసేపు వారితో కలిసి ఆడి మరింత ఉత్సాహపర్చారు. సరైన ఆట వస్తువులు లేకుండా ఆడుతుండటాన్ని గమనించి తన వెంట వారిని స్పోర్ట్స్ షాప్ వద్దకు తీసుకెళ్లి బ్యాట్స్, బాల్స్, కిట్ కొని బహుకరించారు. చదువుతోపాటు ఆటల్లో కూడా బాగా రాణించాలని, జీవితంలో ఉన్నతంగా ఎదిగి తల్లిదండ్రులు, పుట్టినగడ్డకు మంచి పేరు తీసుకు రావాలని ఎంపీ రవిచంద్ర చిన్నారులకు ఉద్బోధ చేసి సంపూర్ణ ఆశీస్సులు అందజేశారు. ఎంపీ వద్దిరాజు కారును స్వయంగా నడుపుతూ చిన్నారులను తిరిగి వారి ఇండ్ల వద్ద దింపారు. ఎంపీ రవిచంద్ర పిల్లలతో కలిసి క్రికెట్ ఆడడాన్ని, ఆయన క్రీడాస్ఫూర్తిని, కిట్ అందించి ప్రోత్సహించడాన్ని, ఔదార్యాన్ని వారి తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులు, చుట్టుపక్కల వాళ్లు కొనియాడారు.

జిఎంఎ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయం ప్రారంభం

విశ్వంభర, కోదాడ : వినియోగదారుల నమ్మకానికి అనుగుణంగా నాణ్యమైన నిర్మాణాలు చేపట్టి నిర్మాణరంగంలో రాణించాలని మై హోమ్ గ్రూప్స్ డైరెక్టర్ జూపల్లి వినోద్ రావు తెలిపారు. బుధవారం కోదాడ పట్టణం ప్రమీల టవర్స్ లో నూతనంగా ఏర్పాటు చేసిన జీఎంఏ ఇన్ ఫ్రా డెవలపర్స్ కార్యాలయాన్ని పిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి, సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్ తో కలిసి వారు ప్రారంభించారు. అనంతరం కార్యాలయంలో సంస్థ బ్రోచర్ ను ఆవిష్కరించి మాట్లాడారు. ముఖ్యంగా నిర్మాణ రంగంలో రాణించాలంటే నైపుణ్యాలతో కూడిన శ్రామిక శక్తి ముఖ్యమని వినియోగదారుల ఆలోచనలు, నమ్మకానికి అనుగుణంగా పనిచేస్తూ దినదినాభివృద్ధి సాధించాలన్నారు. గుడిబండ రోడ్డు లో గల తమ కార్యాలయంలో జిఎంఏ సంస్థ వారు నూతన భవనాన్ని పూర్తి నాణ్యతతో నిర్మించి సకాలంలో అందించినందుకు గాను వారికి అభినందనలు తెలిపారు. ఈ సందర్భంగా నిర్వాహకులు ముఖ్య అతిథులను శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో సంస్థ ఎండి జాకీర్ హుస్సేన్, అల్తాఫ్ హుస్సేన్, మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ కందుల కోటేశ్వరరావు, కౌశిక్, రాజశేఖర్, అశోక్, బాబురావు తదితరులు పాల్గొన్నారు.

పదో తరగతి ఫలితాల్లో బీసీ గురుకుల విద్యార్థుల ప్రభంజనం

- ఉత్తీర్ణత శాతం 97.79 , రెండో స్థానంలో బీసీ గురుకులాల సొసైటీ
- 17431 మంది విద్యార్థులు పరీక్షకు హాజరు కాగా 17046మంది ఉత్తీర్ణత
- వందశాతం ఉత్తీర్ణత సాధించిన 143 పాఠశాలలు
- విద్యార్థులను, సిబ్బందిని అభినందించినమంత్రి పొన్నం ప్రభాకర్

విశ్వంభర, హైదరాబాద్ : రాష్ట్ర ప్రభుత్వం ఈరోజు విడుదల చేసిన 2024-25 పదో తరగతి ఫలితాల్లో మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు. 97.79 ఉత్తీర్ణత శాతంతో అత్యధిక శాతం విద్యార్థులు ఉత్తీర్ణత సాధించిన గురుకుల సొసైటీ లో రెండో స్థానంలో నిలిచారు. 17431 మంది విద్యార్థులు పరీక్ష రాయగా వారిలో 17046 మంది విద్యార్థులు పాస్ అయ్యారు. వారిలో 8177 మంది బాలురు, 8869 మంది బాలికలు ఉన్నారు. రాష్ట్ర సగటు ఉత్తీర్ణత శాతం కంటే అధిక ఉత్తీర్ణత సాధించిన బీసీ గురుకుల విద్యార్థులు తమ సత్తా చాటారు. ఖమ్మం జిల్లా దన్వాయి గూడెం బాలికల పాఠశాల విద్యార్థిని దుర్గా భవాని 593 మార్కులు సాధించి రికార్డు సృష్టించారు. కరీంనగర్ జిల్లా వేములవాడ గురుకుల బాలికల పాఠశాల విద్యార్థిని ఏ. శివాని 590 మార్కులు సాధించగా 588 మార్కులు కె. శ్రావణి, 587 మార్కులు ఎర్రపహాడ్ బాలల పాఠశాల బి. రమేష్, 586 ఇ. అక్షయ(కరీంనగర్), కె.వీక్షిత శ్రావణి(వేములవాడ), పి. వినయ్(జాంగాం), జి. సంధ్య(గాంధీనగర్, జయశంకర్ భూపాల పల్లి) , 585 మార్కులు శ్రీజ(ఆదిలాబాద్), కె. ప్రవీణ(నిజామాబాద్) సాధించారు. 590 మార్కుల కంటె ఎక్కువ మార్కులు ఇద్దరు విద్యార్థులు సాధించగా, 580 కంటె ఎక్కువ మార్కులు 31మంది విద్యార్థులు సాధించారు. 216 విద్యార్థులు 570 మార్కుల కంటే ఎక్కువ మార్కులు సాధించగా, 560 మార్కుల కంటె ఎక్కువ మార్కులు 479 మంది విద్యార్థులు సాధించారు. 261 బీసీ గురుకుల పాఠశాలల్లో 143 పాఠశాలలు నూటికి నూరు శాతం ఉత్తీర్ణత సాధించాయి. అత్యధిక మార్కులతో ఉత్తీర్ణత సాధించిన విద్యార్థులను, మంచి ఫలితాలు సాధించిన బోధనా సిబ్బందిని బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, కార్యదర్శి శ్రీధర్, మహాత్మా జ్యోతిబా పూలే బీసీ గురుకుల విద్యాసంస్థల సొసైటీ కార్యదర్శి బి. సైదులు, ఐ ఎఫ్ ఎస్, సంయుక్త కార్యదర్శి తిరుపతి, మద్దిలేటి, శ్యాంప్రసాద్ లాల్ అభినందించారు.

కులగణన చేయడమే కాదు .. రిజర్వేషన్ల పెంచాలి

విశ్వంభర, హైదరాబాద్ : దేశవ్యాప్తంగా జన గణనతో పాటు కులగణన చేపట్టేందుకు కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడాన్ని స్వాగతిస్తున్నామని టీపీసీసీ ప్రచార కమిటీ చైర్మన్ మధుయాష్కి గౌడ్ అన్నారు. బుధవారం గాంధీ భవన్ లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశం లో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ డిమాండ్ కు తలోగ్గి కులగణన చేసేందుకు నిర్ణయం తీసుకోవడం సంతోషకరం అని తెలిపారు. దేశంలో 90 శాతం ఉన్న పేద వర్గాలకు వనరుల్లో, సంపదలో వాటా దక్కాలన్న రాహుల్ గాంధీ బలమైన డిమాండ్ తో కులగణన చేపట్టి, వారి జనాభాకు తగ్గట్టుగా వాటా పంచాలన్న ఆయన న్యాయమైన డిమాండ్ కు కేంద్ర ప్రభుత్వం దిగిరాక తప్పలేదని పేర్కొన్నారు. అయితే కేంద్ర ప్రభుత్వం పారదర్శకంగా కుల గణన చేపట్టి, న్యాయపరంగా, రాజ్యాంగబద్ధంగా ఎస్సీ ఎస్టీ బీసీ మైనారిటీలకు లభించాల్సిన వాటాను అందించాల్సిన అవసరం ఉన్నదని చెప్పారు.

పదవ తరగతి ఫలితాలలో త్రిపురారం విద్యార్థుల ప్రభంజనం

విశ్వంభర, త్రిపురారం : పదోతరగతి ఫలితాలు బుధవారం వెలుబడిన తరుణంలో త్రిపురారం మండలంలోని పాఠశాలల 10వ తరగతి ప్రైవేటు, ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు ప్రభంజనం సృష్టించారు అని మండల విద్యాధికారి రమావత్ రవి నాయక్ తెలిపారు. మండలంలోని పాఠశాలలో ఐదు జిల్లా పరిషత్ పాఠశాలలు ,ఒకటి తెలంగాణ మోడల్ స్కూల్, కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ అదేవిధంగా మూడు ప్రైవేట్ పాఠశాలలో మొత్తము 347 మంది విద్యార్థులకు 342 మంది విద్యార్థులు 10వ తరగతి పరీక్షలకు హాజరైనారు ఇందులో 338 మంది విద్యార్థులు ఉత్తీర్ణత సాధించి 98.8% ఉత్తీర్ణత శాతం నమోదు చేయబడినది మొత్తం 10 పాఠశాలల్లో ఐదు పాఠశాలలో 100% ఫలితాలు సాధించగా 98.8% తో మండలం అగ్రస్థానంలో నిలిచిందని మండల విద్యాధికారి రమావత్ రవి తెలిపారు.

పర్వతగిరి గ్రామంలో 100% ఉత్తీర్ణత

విశ్వంభర, మహబూబాబాద్ : పర్వతగిరి గ్రామంలోని జడ్పీ పీహెచ్ఎస్ పాఠశాల ప్రధానోపాధ్యాయులు మందుల శ్రీరాములు మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా ఎస్ఎస్సి ఫలితాలులో మహబూబాబాద్ మండలం పర్వతగిరి గ్రామంలోని జడ్పీ పీహెచ్ఎస్ పాఠశాల ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు.ఇందులో భాగంగా 500 మార్కుల పైన వచ్చిన విద్యార్థులు 10 మంది ఉన్నారని తెలిపారు. 600 మార్కులు గాను 564 మార్కులతో స్కూల్ టాపర్గా బి .సంధ్య నిలిచిందని, పాఠశాల రెండో టాపరు వైశాలి 547 మార్కులు, మూడో టాపర్ నగేష్ 539 మార్కులు సాధించారు అని మీడియాకు తెలిపారు. ఈ ఉత్తీర్ణతకి కృషి చేసినటువంటి ఉపాధ్యాయ బృందమునకు, విద్యార్థుల తల్లిదండ్రులకు మాకు సహకరించిన అందరికీ పేరుపేరునా ధన్యవాదాలు తెలియజేస్తున్నాను అనీ ప్రధాన ఉపాధ్యాయులు మందుల శ్రీరాములు తెలిపారు.

శాంతి బాబు కుటుంబానికి ఆర్థిక సాయం

విశ్వంభర, కోదాడ : మునగాల మండలం కలకోవ గ్రామ మాజీ సర్పంచ్, కమ్యూనిస్టు నాయకుడు మండవ శాంతి బాబు ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. విషయం తెలుసుకున్న ఎన్నారై బెల్లంకొండ రవి బుధవారం శాంతి బాబు చిత్రపటానికి పూలమాలవేసి నివాళులు అర్పించారు. ఇటీవలే భార్య కూడా అనారోగ్యంతో మృతి చెందడం, వారి కుటుంబ సభ్యులను తీవ్రంగా కలిసి వేసింది. కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి అధైర్య పడవద్దు అని అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అనంతరం ఎన్నారై బెల్లంకొండ రవి ఫౌండేషన్ ఆధ్వర్యంలో పదివేల రూపాయల ఆర్థిక సహాయాన్ని శాంతి బాబు కుమార్తె కార్తీకాకు అందజేశారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద రైతులు అప్రమత్తంగా ఉండాలి ఏపీఎం లక్ష్మి

విశ్వంభర, కోదాడ : ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద మారుతున్న వాతావరణ దృష్ట్యా రైతులు అప్రమత్తంగా ఉండాలని అనంతగిరి అసిస్టెంట్ ప్రాజెక్టు మేనేజర్ లక్ష్మి అన్నారు. బుధవారం అనంతగిరి మండల కేంద్రంలో ఐకెపి ఏర్పాటుచేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆమె పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. మండలంలోని రైతులు ధాన్యం కొనుగోలు కేంద్రాల వద్ద వర్షానికి ధాన్యం తడవకుండా తార్పల్లిన్ పట్టాలు అందిస్తున్నామని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. వరి ధాన్యాన్ని నాణ్యతతో కొనుగోలు కేంద్రాల వద్దకు తీసుకువస్తే మద్దతు ధర లభిస్తుందని తెలిపారు. ధాన్యం తేమ శాతం లేకుండా చూసుకోవాలని రైతులకు పలు సూచనలు అందించారు. ఆమె వెంట సీసీ యేసు సుజాత కరుణ రైతులు తదితరులు పాల్గొన్నారు.

పిల్లుట్ల పిచ్చయ్య మరణం తీరని లోటు

విశ్వంభర, కోదాడ : కాంగ్రెస్ పార్టీ నాయకులు పిల్లుట్ల శ్రీనివాస్ తండ్రి పిల్లుట్ల పిచ్చయ్య అనారోగ్యంతో మృతి చెందారు. బుధవారం వారి పార్థివ దేహంపై పూలమాల ఉంచి టిపిసిసి డెలిగేట్ చింతకుంట్ల లక్ష్మీనారాయణ రెడ్డి నివాళులర్పించారు. అనంతరం వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని తెలిపి వారికి మనోధైర్యాన్ని నింపారు. ఈ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులు వంటిపులి వెంకటేష్, మాజీ కౌన్సిలర్ ఖదీర్, కాటంరెడ్డి ప్రసాద్ రెడ్డి, దేగ శ్రీధర్, రజనీకాంత్, రఘు, నాగరాజు, సంజయ్, రాంబాబు తదితరులు ఉన్నారు.

సమిష్టి కృషితో ప్రభంజనం సృష్టించాం కరస్పాండెంట్ యాకాంతం గౌడ్

విశ్వంభర, నెల్లికుదురు: తల్లిదండ్రుల సహకారం, ఉపాధ్యాయుల కృషి, విద్యార్థుల పట్టుదల సమిష్టి కృషితో 10వ,తరగతి ఫలితాలలో మండల టాపర్లుగా ప్రభంజనం సృష్టించామని మండలంలోని బ్రాహ్మణ కొత్తపల్లికి చెందిన శ్రీ వివేకవర్ధిని విద్యాసంస్థల కరస్పాండెంట్ చిర్ర యాకాంతం గౌడ్ ప్రకటించారు. బుధవారం ఆయన మీడియాతో మాట్లాడుతూ.. తమ విద్యా సంస్థ 100 శాతం ఉత్తీర్ణత సాధించినట్లు తెలిపారు. 98 మంది పరీక్షలు రాయగా అందరూ పాసయ్యారన్నారు.